# గృహిణి

శ్రీమతి క. రాజవల్లి

"సేతూ, ఈ ఊరి చివర బంగళాలో ఎట్లా ఉంటున్నావే బాబూ! ఒక్క సందడీ లేదు. ఒక మనిషైనా కనబడదు. నీ కెట్లా ప్రొద్దు పోతుందో మాకేం తెలియడంలేదు." అని అందఱూ అనేవాళ్ళు-వాళ్లకేమి సమాధానం చెప్పాలో తోచడంలేదు. నేను చేసేగొప్ప పనేమిలేదు; కూర్చునేదిలేదు. పైమెలా జరిగిపోతుందో నాకే అవగాహన కావటంలేదు. నేనిపుడు ఆరుగురు పిల్లల తల్లిని, పెద్దది 8 ఏండ్లది. ఆఖరివాడు 8 నెలలవాడు.

ఒక్కొక్కరికి సంవత్సరంన్నర తేడా.

తెల్లవారి 5 గంటలు కొట్టడం మా బంట్రోతు కుయ్యిమనుకొంటూ లేవడం ఒకేసారి జరిగినాయి. ఎండలు రోజు రోజుకూ ఎక్కువగుతున్నా తెల్లవారుజామున యింకా చలేస్తూనే ఉండడంవల్ల నేను బాగా బ్లాంకెటు కప్పుకొని పడుకున్నా. అప్పుడే తెల్లవారింది కాబోల్ను దేవుడా అనుకుంటూ, కళ్లువిప్పకుండానే చంటోడ్ని జోగొట్టుతూ ఒక్క అరగంటసేపైనా పడుకోనిస్తాడేమో నని చూశా. కాని ఊహు! వాడు పడుకోనేది, నన్ను పడుకోనిచ్చేది కూడానా? ఒంటేలుకెళ్ళి బట్టంతా తడుపుకున్నాడు. ఇహ లేవడం తప్పనిసరి కదా అని 'కాస్సేపైనా పడుకోనివ్వరు,' అని సణుక్కుంటూ లేచి కూర్చుని వాడి చొక్కామార్చి క్రింద బట్టమార్చి వాడు ఏడుస్తూ ఉన్నా పడుకోబెట్టి పాలు కలుపుతూన్నా. ఇంతట్లోకే పురుక్కుమని వాడు బైలుకెళ్ళి, కాళ్లూ చేతులు కొట్టుకోవడ మారంభించాడు. వళ్లంతా పులుముకొంటే కడగడం కష్టం, యింకా పనిమనిషైనా రాలేదని బట్ట మడిచేందుకు గబుక్కుని లేచేటప్పటికి నా కాలు తగిలి పాలగ్లాసు క్రింద పడి పాలు దొల్లిపోయినయి. ఏమైతే అయిందని లేచి వాణ్ని సుభ్రపరిచి, పాలు మర్ల కలిపి, వాడికి త్రాగించి, దీపం దగ్గిర సాపెట్టి చేతికొక గిలకిచ్చి ప్రక్కన కూర్చున్నా. కడుపు నిండిందేమో, అత్త, తాత అని కబుర్లు సాగించాడు.

యింతట్లోకే మా సతీషుబాబు (రెండేండ్లవాడు) అమ్మాఅని ఏడుస్తూ లేచాడు. ఆలస్యమైతే పక్క తడిపేస్తాడన్న భయంకొద్దీ వాణ్ని బయట కమోడు మీద కూర్చోపెట్టుదామంటే, కాళ్లు నిగడదన్ని కూర్చోకుండా పోలూ! అనుకుంటూ యింకా గట్టిగా ఏడవడం మొదలుపెట్టాడు. "ఎంతసేపురా ఏడ్పూ, పాలు తప్ప ఇంకోటి ఎరగడురా" అని చీదరించుకుంటూ వాణ్ని అక్కడే క్రిందకూర్చోపెట్టి పాలు కలుపుకొచ్చి చూతునుకదా, ఉచ్చపోసి అందులోనే కూర్చున్నాడు. వాణ్ని లేవదీసి ఒక చెంబెడునీళ్లు కాళ్లమీద గ్రుమ్మరించి పాల గ్లాసు చేతికిచ్చాను.

బాగా తెల్లారిపోయింది. పనిమనిషి "తలుపు తెరవండమ్మా" అని వీధితలుపు ధనాధనా బాదుతు రంకెలేస్తూంది. వెళ్ళిదానికి తలుపు తీసి వచ్చేటప్పటికి పిల్లల ఏడ్పులకైతేనేం, పనిమనిషి తలుపుచప్పుడుకైతేనేం, ఆయన హాఁ అని వళ్లు విరుచుకుంటూ లేచారు. దొడ్లోకి వెళ్లడానికి కూడా యింక 'ఖ్యూ' మొదలెడుతుందేమోనని భయపడుతూ "పిల్లల్ని చూసుకొండి" అని అరుస్తూ, వారేవో అంటున్నా వినిపించుకోకుండా దాటేసేను.

నా అవశిష్టాలు తీర్చుకొని వచ్చేటప్పటికి తక్కిన పిల్లలు లేవడం, ఖ్యూప్రాసీవాళ్లు రావడం జరిగినాయి. పనిమనిషి పెట్టినకాగీ కాగని నీళ్లతో స్నానంచేసి వంటింట్లో దూరాను. టిఫిను ఏమి చేద్దామా అని ఆలోచిస్తూండగనే, జమాను "బాబుగారుండటం లేదమ్మా చాల ఏడుస్తున్నాడని" అని తీసుకొచ్చేడు. "ఏడుస్తూంటే మూగదెయ్యంలాగ కూర్చుంటె ఊరుకుంటాడా, అవీ ఇవీ కబుర్లుచెప్పి ఆడించు. బైటకు తీసుకుపో" అని వాణ్ని కసిరి పొయ్యిదగ్గర కూర్చున్నా. "పాలవాడొచ్చాడమ్మా! నీళ్లపాలు పోస్తున్నాడంటున్నారు కదూ, మీరే అడగండి" అని మరొక జమానొచ్చాడు. "ఇదుగో అబ్బాయీ యిట్లాంటి పాలుపోస్తే ఈవేళతో నేస్వస్తి. రేపటినుండి వేరేచూసుకుంటాము "అని వాణ్ని బెదరించా" "అబ్బే అబ్బే ఈవేళ మా ముసల్దిచ్చింది దొరసానీ, రేపట్నుంచి చూడు ఎట్లాంటివి తెస్తానో" అని వాడు కదిలాడు. వీడు కాదు మరొకడయినా యిదే తంతుకదా? రెణ్ణాళ్ల ముచ్చటకోసం వీడ్ని మాన్పించడం యెందుకనుకొంటూ వంటింట్లో కొచ్చి, ఆలోచించడమేమిటి నైజాంవాళ్లకి రొట్టెలే యిష్టముకదా, అని పిండితడపడం మొదలెట్టాను. "అమ్మా సతీషు పళ్లపొడి ఒలకపోసేస్తు






న్నాడే. యిదిగో చొక్కామీదంతా ఎట్లా పోసుకొన్నాడో!" "అమ్మా విజయ పళ్లపొడిడబ్బాలో నీళ్లు పోసేసిందే" "ఛీ నామీద పడేటట్లు యిక్కడే ఊస్తావే అవతలకెళ్లు" నువ్వెళ్లంటే నువ్వెళ్లని పెద్దవాళ్ళిద్దఱు పోట్లాడటం, యివన్నీ వింటున్నా ఏ గంగలోనన్నా కలవండని విని విననట్లు నాపని చేసుకుంటూ, కూర్చున్నా. యింతట్లోకే మా ఆయన వెళ్లి ఏదో తగవు తీర్చినట్లున్నారు కొంత సద్దణిగింది. రెండు నిమిషాలైందో లేదో అల్లల్లోమనుకుంటూ మా విజయ (3 ఏండ్లది తడిసిన బట్టలతో వంటింట్లోకి పరుగెత్తుకొచ్చి "చూడమ్మా బాత్రూములో సురేష్ట్లా తోసేశాడో బట్టలు తీసెయ్యి" అని ఏడవటం మొదలుపెట్టిందే. యింతట్లోకే దాన్నెందుకు తోసేశావని మా పెద్దది, వసంతి, వాడ్ని కొట్టినట్లుంది; వాడు బేరుమనుకుంటూ "చూడమ్మా అక్కెంత గట్టిగా కొట్టిందో" అని వచ్చాడు. "ఏడ్చావు వెధవా ఎప్పుడూ దెబ్బలాటలు దొమ్మిలాటలు" అని వాడ్ని కసిరి, చెప్రాశీ వాడ్ని పిలిచి విజయకి వేరే చొక్కా వెయ్యరా అంటే వాడు ఒక పావుగంట వెతికి పైనేవీ లేవమ్మా పెట్లోనుంచితీ సెయ్యండనివచ్చాడు. అయ్యో దేవుడా అనుకుంటూ పొయ్యిమీదది దించేసి లేచి ఒక గౌను తీసియిస్తే అది వద్దు వేరే పూవుల పూవుల దిమ్మని ఆవిడగారి పేచీ. అనక నీళ్లు పోసుకొని వేసుకొందువుగానని ఎంత బ్రతిమిలాడినా వినలా ఆఖరికి క్రిందా, మీదా, పెట్టంతా తిరగేయగా, పువ్వులది దొరికింది. అది దాని ముఖముమీద గిరాటేసి రాబోగా ఎక్కడనుంచి చూసిందో ఒక చిన్న చిరుగుంటే, అందులో వ్రేలు పెట్టి యింకా పెద్దది చేస్తూ "యిది నాకక్కర్లేదు. చినిగిపోయింది" అని మారాం పెట్టడం మొదలెట్టింది. నా కోపం కొద్దీ కొత్త బట్టల పెట్టె తీసి ఒక క్రొత్తగౌను పారేసేసరికి మా ఆయన వచ్చి "అలా కోప్పడి కసురుకొంటె ఎట్లాగ. చిన్నపిల్లలు, వాళ్లని బుజ్జగించి సముదాయించాలి కాని" అని నన్ను మందలించేటప్పటికి నా కింకొంత వళ్లు మండుకుపోయి ఆ సముదాయించే దేంటో మీరే చూసుకోండి నాకు తెలవదు" అని పరాపరా వచ్చేసేను. "ఇదుగో కాఫీ త్వరగా కానియ్యి. ఈవేళ ఆఫీసుకు తొందరగా వెళ్లాలి" అని నా వెనకాతల కేక. ఎట్లాగో వండటం ముగించి మా ఆయనకు, మా మామగార్కి బల్లమీద కాఫీలు పెట్టి పిల్లల్ని వంటింట్లోకి పిలిచి వాళ్లకి పెట్టుతూ కూర్చున్నా. మొదలు; "నా పీటమీద వాడు కూర్చున్నాడు; నాకీ పళ్ళెం వద్దు, ఈ రొట్టి మాడిపోయింది, కూ రెందుకు పెట్టావు చక్కెర వెయ్యమంటేను" అని ఈవిధంగా పేచీలతో, సగంతిని, సగంపారేసి ఎలాగైతేనేం ముగించారు. కాలుతుంది కొంచెం ఉండమంటే ఉండకుండా వెంటనే పొయ్యమని కాఫీ పోయించుకొని గబుక్కున గ్లాసు పట్టుకొని కాలుతుందని పడేశాడు చిన్నోడు. వాడ్ని తిట్టాలో ఏం చేయాలో కూడ తెలియక ఉడుకు మోతుతనం హెచ్చిపోతూంటే, వాడికి మళ్ళీ యింత చల్లార్చి పోసి నేను తిందాంకదా అని పళ్ళెంలో రొట్టి పెట్టుకు కూర్చున్నా. బయట చంటి పిల్లోడి ఏడ్పు వినబడుతూంది. "వాడి పాలమాట మర్చేపోయా" ననుకుని కొన్ని పాలు కలిపి వాడికి పట్టించి జమానుచేతి కిచ్చేసి, నా కాఫీ ముగించుకున్నా. మా ఆయన ఆఫీసుదయచేశారు.

తొమ్మిది కావస్తోంది పొయ్యిమీద పప్పు పడేసి. పిల్లలికి తలలు దువ్వటానికి కూర్చున్నా. ఎంతపిలిచినా ఒక్కళ్లు రారే.

(46-వ పేజీ చూడండి)



న్యాయం కాదు. ఈ సంవత్సరం పన్నుల ద్వారా తీసుకుంటున్న ధనాన్ని, ఈ సంవత్సరం ప్రయోజన మివ్వగల స్కీములపై ఖర్చు పెట్టాలి. అయిదా రేళ్ళకి ప్రయోజన మివ్వగల స్కీముల్ని, వడ్డీ ఇచ్చి తీసుకుని వాయిదాలమీద తీర్చే ఋణాల ధనంతో నిర్వహించాలి. ఈ పద్ధతిని మార్చి, ఈ సంవత్సరం ప్రజలవద్ద వసూలు చేసిన సొమ్ముని ముందెప్పుడో ప్రయోజనకారి కాగల ప్రాజెక్టుల నిమిత్తం ఖర్చు పెడుతున్నారు.

## ఋణాలు

ప్రభుత్వం తమ స్కీముల నిమిత్తం ధనం తెచ్చుకోలేక పన్నుల ధనం తీసుకుంటున్న దంటే, ధనవంతులు, ద్రవ్య వ్యాపారుల్ని లొంగతియ్య లేక పోయిందన్న మాట. ఈ సంవత్సరం ధరల పెరుగుదల తరవాత ప్రభుత్వం ఋణాలు తీసుకునే వడ్డీ రేటు హెచ్చించక తప్పని సరి రావచ్చును. అంటే దానితో ప్రభుత్వం ఓటమి పూర్తవుతుంది.

## నారవస్త్ర పరిశ్రమలు

పాకిస్తాన్ రూపాయిమారకానికి భారత ప్రభుత్వం తలొగ్గవలసి వచ్చిందంటే, అది పాకిస్తాన్‌కి గెలుపు కాదు. భారతదేశంలోని నార, వస్త్రపు మిల్లర్ల చేతుల్లో భారత ప్రభుత్వం పొందిన ఓటమికి ఫలితం. ఇండో-పాకిస్తాన్ వ్యాపార రంగంలో ఓటమితోపాటు, ద్రవ్య వ్యాపారంలో కూడా ఓటమిని అంగీకరించి భారత ప్రభుత్వం తమ ఋణాల రేట్లని ఇప్పుడే పెంచేస్తే మేలుగా ఉండేది. స్కీములకి కావలసిన పెట్టుబడి వ్యాపారుల వద్దనుంచే లభించేది.

ఉత్తమ శైవమతగ్రంథము

**పండితారాధ్యచరిత్ర**

**వెల రు 5-0-0 లు**

ప్యాకింగిపోస్టేజి రూ. 1-4-0.

**ఆంధ్రగ్రంథమాల**

పోస్టుబాక్సు 212, మదరాసు 1.

వస్త్రోత్పత్తిని పరిగణించినట్లయితే అన్ని రంగాలలోనూ అభివృద్ధి ఉందనీ, నార, వస్త్రం, పంచదార పరిశ్రమల్లో మాత్రం ఉత్పత్తి తగ్గిందనీ మంత్రిగారు చెప్పారు. ఉత్పత్తి తగ్గినా పారిశ్రామికులు వ్యాపారుల లాభాలు తగ్గలేదు. పని తక్కువైనందువల్ల కార్మికులు మాత్రం బాధపడుతున్నారు. నిర్వృత్తిఅధికమయింది. ప్రపంచంలో వస్త్రానికీ, నార సంచులకీ గిరాకీ ఎక్కువైంది. భారతప్రభుత్వం కంట్రోల్‌ని సమర్థతతో నిర్వహించలేకపోతున్నందువల్ల, నార మిల్లర్లు, వ్యాపారులు లైసెన్సు లేకుండా విపరీతంగా నార సంచుల్ని, నూలుని అక్రమంగా ఎగుమతిచేసి లాభాలు గడించారు. లైసెన్సు లున్నవారు కూడా విదేశాల్లో ధరలు పెంచేసి విపరీతంగా లక్షలకిలక్షలు లాభాలు గడించారు. ప్రభుత్వం చివరి రోజుల్లో కాని మేలుకోలేదు. రెండు మాసాలకిందటనే నార ఎగుమతిపైన పన్ను పెంచారు.

దేశంలో వస్త్రోత్పత్తి, విదేశాలతో వ్యాపారం ఒక్క నార, పత్తి సప్లైలవల్ల వచ్చిన లోటు తప్ప, ఇతరత్రా అభివృద్ధి పొందిందని ప్రభుత్వం గమనించింది. ఈ అభివృద్ధి చెప్పుకోవలసినంత లేదు. అందువల్ల నార పత్తి సప్లైలు వృద్ధయితేగాని దేశం ఆర్థికపరిస్థితి కోలుకోదని ప్రభుత్వం భావించినట్లు కనిపిస్తుంది. అందువల్ల ఇంక ప్రతిష్ఠకు నీళ్లువొదిలి భారతప్రభుత్వం పాకిస్తాన్‌తో బేరానికి దిగింది.

ఈ సంవత్సరం పాకిస్తాన్ సప్లై చెయ్యగల నార, పత్తి, ఆహారం ఉప్పు మొదలైన సరుకుల ధరలు హెచ్చుగా ఉంటాయి. వస్త్రం, నార పరిశ్రమల ఉత్పత్తితో పాటు ఆ సరుకుల ధరలు పెరక్కమానవు.

కేవలం అధిక లాభాల ఆర్జనకోసం పారిశ్రామికులు, వ్యాపారులు మన దేశానికి చేసిన అపకారాన్ని ప్రజలు మరవకూడదు. ప్రభుత్వాన్ని ఏ విధంగా వంచనచేసి లక్షలాది లాభాలు ఆర్జిస్తున్నారో, ప్రభుత్వం ఈ ఆర్థికస్థితికి ఏ విధంగా తలొగ్గవలసి వస్తోందో, ఈ మూడేళ్ళ బడ్జెట్లే తార్కాణాలు. భారతదేశాన్ని పాకిస్తాన్ ముందు మోకరింపజేసిన ఘట్టం వారు దేశభక్తికి అణా పైసలతో కట్టే మూల్యానికి తార్కాణం.

★

# గృహిణి

(5-వ పేజీ తరువాయి)

లేచి వెళ్లి కసురుకుంటే పెద్దవాళ్లు వచ్చారు. చిన్నాళ్ళని జవానులచేత పట్టి తెప్పించి ఒక చేత్తో పట్టుకొని, ఒక చేత్తో తలలు దువ్వేను. మా ఎడ పిల్లడు పట్టుకొన్నానన్న కోపం కొద్దీ గిజాయించుకుని పారిపోతూ నూనె గిన్నె తన్నేశాడు.

చంటిపిల్లాడికి పనిమనిషి సరిగా పోయలేదని నేనే వాడికి నీళ్లుపోసి పడుకోపెట్టమని బంట్రోతు కిచ్చి, తక్కిన పిల్లలకు నీళ్లు పోయమని పనిమనిషికి అప్పచెప్పి నేను వంటకు కూర్చున్నాను. ఇక స్నానాల దగ్గర వీళ్ల రాద్ధాంతం యింతా అంతా కాదు. ఒకణ్ని పిలుచుకొచ్చి నీళ్లు తోగుపుకొనే టప్పటికల్లా వాడు పారిపోవటం మళ్లీ వెళ్ళేటప్పటికల్లా, దాక్కోవటం, నేను రెండు కేకలు వేసేటప్పటికి ఏమీ ఎరగనట్లు బాతురూములో దూరటం జరిగింది. కాని అక్కడనుంచి పనిమనిషి, పిల్లలు కూడా ఒకటే కేకలు.

"నీళ్లుసరిగా పోయించుకోవడం లేదమ్మా నా మీదంతా చల్లేస్తున్నా" రని అది. సరిగా సబ్బు రుద్దడం లేదమ్మా అనీ, కంట్లో సబ్బు పోయిందని ఏడ్పు, నీళ్లు వేడిగా పోసిందని గంతులూ, జరుగుతున్నాయి. ఎప్పుడూ ఉండేగోలే కదా అని నేను కదలలేదు. అక్కడనుండి బట్టలకు పేచీలు. లాగూ కనబడలేదనీ, బాడీ దొరకలేదనీ గౌను చిరిగిపోయిందనీ—అన్నదీ వరుస.

నేను వంటింట్లోనే కూర్చుని, పొయ్యిమీద గిన్నెలో చమురు పోసి వంకాయ తాళింపు పెడదామని చూస్తున్నా. ఇంతట్లోకే గొల్లది వెన్న తెచ్చిందమ్మా అన్న కేక. ఇన్నాళ్లెందుకు ఆలస్యం చేసిందా అని బయటికి ఒక్క గంతు వేశా. "అబ్బె పెళ్లిళ్లమూలాన్ని పాలు ఖర్చయినయిం డమ్మా లేకపోతే తేను—మీకు తప్ప యింకెవరి కిస్తానూ" అని సాగతీసింది. చమురు మాడిపోయిన వాసన ముక్కుకు తగలగానే, కూరగిన్నె దింపలేదన్న జ్ఞాపకం వచ్చి పరుగెత్తి గిన్నె దించి తాళింపు పెట్టా. మా పెద్ద పిల్ల వచ్చి "అదేంటమ్మా కాలికి నెత్తు" రన్నదాకా, నా బొటనవ్రేలికి, ఎదురుదెబ్బ తగిలిందని తెలుసుకోలే. "తొరగా రండమ్మా" అన్న వెన్నదాని కేక విని బయట కొచ్చి, తూయించుకొని దాన్ని వంపేసి స్త్రీలకి పెట్టి పుట్టిన స్థలంలో కూలబడ్డా. కొబ్బరిపచ్చడికి అవురుచ్చుకుంటూండగా

"కట్టెలమోపులు పిల్చానండమ్మా చూడండి ఎంతకు బేరమాడమంటారో" అన్న పిలుపు. సరే అని బయటకు వెళ్లా. ధరసరిగా కుదర్లే. వాడ్ని పొమ్మని లోపల కొచ్చే. ఇంతలోకే చాకలివాడి దర్శనం. "పనివేళప్పుడు రావద్దని నీ కెన్నిసార్లు చెప్పాలి. మాటక్కడపెట్టిపో"అని వాణ్ణిపంపించేశా.

పదకొండైసేశారు. వంట గబగబా ముగించి, చదువులు బొత్తిగా సాగటంలేదని (ఈ ఊళ్లో స్కూల్లో అంతా మరాటీయె గనుక చేర్పించలేదు) పెద్ద పిల్లల్నిద్దరినీ పిలిచి లెక్కలిచ్చాను. పెద్దపిల్లకి రూ-అ-పై పెంచడం, కుర్రాడికి మామూలు పెంచడం యిచ్చా. కాస్సేపటికి యిద్దరూ చేసి చూపించారు. పెద్దావిడ ఎనిమిది రెండ్లు పదహారు పైసలు, ఎనిమిది నాలుగులు 32 అణాలు అని వేసింది. "ఎన్నిసార్లు చెప్పాలే, పైసల్ని అణాలకి తీసుకురావాలని". దానికి నచ్చచెప్పి, కుఱ్ఱాడి లెక్క చూసేటప్పటికి నాలుగు ఎనిమిదులు ముప్పైఆరు అని వాడు చేశాడు. ఏడ్చినట్లే ఉంది నీ ఎక్కాలని, యిద్దరూ మళ్ళీ తరువాత చేసి చూపించండని, డిక్టేషను చెపితే, యిక సరే ధీర్ఘాలు లేనిచోట్ల దీర్ఘాలు, వత్తులున్న చోట్ల తీసేయడమున్నూ. విసుగెత్తి చూచివ్రాత వ్రాయండని, పన్నెండవడం చేత వడ్డించుదామని లేస్తున్నా. ఇంతలోనే కొంప మునిగిపోయినట్లు రెండో కుఱ్ఱాడు పడిపోయానని మోకాలు పట్టుకొని ఏడుస్తూ వచ్చాడు. "నువ్వే పడిపోతే ఏడ్వెందుకురా, ఎవరన్నా పడేస్తే ఏడవాలికాని" అని వాడ్ని ఓదార్చడానికి చూశాను. నెత్తురొస్తొంది చూడని ఏడ్పు రెట్టించాడు. చూతును కదా, మోకాలు కాస్తంత కొట్టుకుపోయి రక్తం చిమ్ముంది. కాస్త వెన్నులీను ఆయింటుమెంటు తడిపి పొమ్మంటే పోడు. పట్టీ కట్టూ అని ఏడ్పు. పట్టీ కడితేకాని నొప్పి ఉపశమింపదురా బాబూ అని కాస్త దూదిపెట్టి పాత బట్టపేలిక కట్టాను.

ఇకసరే భోజనాలదగ్గర మామూలు అల్లరేను. మంచినీళ్లు వలకపొయ్యడమా, అన్నం చిమ్మడమా ఒకటి కాదు. ఎట్లాగో అట్లాగ భోజనాలు ముగించుకొని నౌకర్లందరూ ఇళ్లకు పోయినందున చంటోణ్ణేసుకొని మంచంమీద నడుము వాల్చా.

పోస్టు బంట్రోతు ఉత్తరాలు తెచ్చిచ్చాడు. ఏముంది? అమ్మ దగ్గరనుండి, చెల్లెలు దగ్గరనుండీని. ఉత్తరాలు వ్రాయడం లేదు, నీ క్షేమం తెలియడంలేదనిన్నీ. అమ్మ ఉత్త కంగారుమనిషి. టెలిగ్రాం యిద్దామనుకొందిట గాని రెండు రోజులు చూసి యిద్దామని మానుకుందిట. అన్నంత పనీ చేస్తుందిరా బాబూ అని వెంటనే లేచి ఒక కార్డుముక్క గిలికేసి వచ్చిపడుకున్నా. విజయా సతీషు లిద్దరూ ప్రక్కన చేరారు. నేను నీ దగ్గరంటే, నేను నీ దగ్గరనీ. తగువు తీర్చలేక, చంటోడ్ని కడుపుమీద వేసుకొని యిద్దర్నీ చెరొకప్రక్క వేసుకొన్నా. కాస్త కునుకు పడుతోంది. పిల్లలు రన్నింగు రేసులు, హై జంపులు, తలుపులు ఎవరు గట్టిగా మూస్తారో నని పందాలతో పూర్తిమెలుకువ వచ్చింది. "అరే కాస్త నిశ్శబ్దంగా ఉండండిరా" అంటే, వాళ్లబుర్రల్లో కెక్కుతుందా? చూసుకుంటే ప్రక్కన సతీషు మాయమయ్యాడు. లేచి చూచేటప్పటికి స్టోరురూములో బియ్యములో గోధుమలు, గోధుమలలో బియ్యము కలబోస్తున్నాడు. చొక్కాఅంరా తడిసిఉందేం చప్మా అని బయటికివచ్చి చూచేటప్పటికి మంచినీళ్ల కుండమీద మూతలేదు. సగంనీళ్లు ఖాళీ. "ఇందాకణ్ణుంచీ మీ రేం చేస్తున్నాగు, వాడేంచేస్తుండేది చూడలేదూ" అని పిల్లల మీద కసురుకున్నా.

టైముచూస్తే $3\frac{1}{2}$ అయింది. ఆఫీసునుండి వచ్చే టైమయింది. వంకాయ బజ్జీలు చేసి టీ పెట్టాలని లేచా. నాలుగున్నరకి ఆయన వచ్చారు. అంతా టీలు ముగించాము. తీరా ఆయన బయటకు వెళ్లేటప్పటికి ఎవరో తెలిసినవారు యిద్దరు రాగా, రెండు కప్పులు టీ కోసరం కబురుచేశారు. మళ్లీ స్టౌ వెలిగించి టీ నీళ్లుపెట్టా. నీళ్లుకాగుతూ ఉండేటప్పటికి మరొకరొచ్చారుట. ఇంకొక కప్పు ఎక్కువ కావాలని కబురు. ఇంకాసిన్ని నీళ్లు పోసి టీ తయారుచేసి కప్పుల్లో పోసేటప్పటికి నాలుగో ఆయన తయారయారు. "అమ్మాసాబ్ చార్ కప్ చా లావ్ బోల్ రే" అని తురకజవాన్ ఏడ్చేడు. కప్పుల్లోచా అంతా మళ్లా డేగిసాలోకి దిమ్మరించి రెండు చమ్చాల చెక్కెర వేసి కొన్నిపాలు పోసి అన్ని గ్లాసుల్లోకి సదిరి పంపించా.

పిల్లలందరికీ మొఖాలు కడిగి, బట్టలు వేసి బయటకు పంపించా. మా వారుకూడ క్లబ్బుకు వెంచేశారు. రాత్రితొమ్మిదీ, తొమ్మిదన్నరయితేనే కాని రారు. నా రాత్రి వంట తొందరగానే ముగించుకొని ఆవేళ పేపరు చదువుదామని కూర్చునే టప్పటికి పిల్లలు తయారైయారు. ఊరికినే వస్తే బాగానే ఉండును. ఒకరుఏడుస్తూ, ఒకరు మూలుగుతూ ఒకరు బట్టలంతా దుమ్ముచేసుకొని దిగారు. కూడా వల్లినబంట్రోతును "నీవేమి చేస్తున్నావురా" అంటే "నేనేమి చేసేదమ్మా, గబగబా పరుగెత్తారు పడిపోయారు"అన్నాడు. వాడిననీ ఏంలాభమని ఊరుకున్నా.

అందరికీ భోజనాలుపెట్టి బయటికి వచ్చేటప్పటికి జమానులు పక్కలు తయారుచేశారు. ఇకమొదలు పిల్లి మొగ్గలు, కుస్తీలు, తలగడ్లు ఒకళ్లమీద ఒకళ్లు విసురుకోవడం.. అన్నీ పక్కలమీదే. 10నిముషాలలో దుప్పటొక మూల, బ్లాంకెట్టొకమూల, గదంతటా తలగడ్లూను. రెండుతిట్లేటప్పటికి సద్దణిగారు. నౌకరు మూలుక్కుంటూ, మళ్లీ పక్కలు సరిచేశాడు. కాస్సేపు చదవండ్రా అంటే నిద్దరొస్తుందంటారు. పడుకోండంటే కాలు నొప్పెడుతుందని ఒకడు, కడుపులో నొప్పని ఒకళ్లు తీపులు తీయడం ఆరంచారు. ఆడినంతసేపు కనబ[illegible] లేదా అని [illegible]యించి పుస్తకాలు తీయమనేటప్పటికి పెద్దవాళ్లు దొంగ నిద్ర నటించారు. విజయ నాన్న యింకా రాలేదూ అని ఏడ్పు మొదలెట్టింది. వస్తారుండమ్మా అని ఎంత బ్రతిమిలాడినా వినదు. "త్వరగా రమ్మనూ" అని యింకా గట్టిగా ఏడ్పు.

ప్రొద్దుటినుంచి వీళ్లతో విసిగిపోయి చేతికర్రతీసి కొడతానని బెదిరించా. దానితో వెక్కి వెక్కి ఏడ్పు మొదలెట్టి, ఒక అరగంటసేపటికి ఏడుస్తూనే నిద్దురపోయింది. పడుకున్నాక జాలివేసింది, ఎందుకు కసురుకున్నానా అని.

తొమ్మిదింపా[illegible]ంది. మావారి జోళ్ళ చప్పుడైంది. లోపలకొచ్చాక వడ్డించచ్చులే అని చంటివాడ్ని పక్క వేసుకునిపడుకున్నా. ఒక పావుగంటసేపు రేడియో న్యూసు విని నెమ్మదిగా వళ్లు విరుచుకుంటూ "అబ్బా" అని లోపలికి దయచేశారు. ఏమంత కష్టపడిపోయారనడిగా. "నేను కష్టపడకపోతే నువ్వు కష్టపడ్డావా ఏంటి" అని అడిగారు. ఎవరు కష్టపడ్డారో దేవుడుకే తెలియాలని సణుక్కుంటూ, కాళ్ళీడ్చుకుంటూ వచ్చి వడ్డించి ఇద్దరం భోజనంచేసివచ్చాం. నేను మాత్రం యిక కూర్చోక పడకవేశాను. ఆయన యింకా పేపరుచదువుకుంటూనే వున్నారు. నాకు నిద్రవచ్చేసింది.

ఈ అవస్థలన్నీ పడుకుంటూ నేను కష్టజీవినో, లేక "ఆవిడకేం తక్కువమ్మా హాయిగా కాలక్షేపం చేస్తూంది" అని అందరూ అనుకుంటున్నట్లు సుఖజీవినో తెలియడంలేదు. ★

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మశి, రాజమండ్రి.